
ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 27.8 । కనిష్ఠం 9.2



ఆదిలాబాద్

జిల్లా వార్తలు

మంగళవారం 2 డిసెంబరు 2025



సీఎం సభాస్థలి ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజార్షిషా, ఎస్పీ అఖిల్ మహాజన్

ప్రజాపాలన విజయోత్సవ సభ

ఏర్పాట్లు పూర్తి

» జిల్లా కలెక్టర్ రాజార్షిషా

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 4న ప్రజాపాలన విజయోత్సవ సభకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజార్షిషా అన్నారు. సోమవారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో సభా వేదిక ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్, సభ వేదిక వద్ద బందోబస్తు, పార్కింగ్, వేదిక పై అతిథులు సిట్టింగ్ తదితర వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు విస్తృత సూచనలు చేశారు. సభలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజార్షిషా మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవ సభకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఈసీ నుంచి సైతం సభకు అనుమతులు వచ్చాయని పేర్కొన్నారు. సభకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. అధికారులకు విధులను కూడా అప్పగించడం జరిగిందన్నారు. ఎరోడ్రమ్ హెలిప్యాడ్ నుంచి సభ జరిగే స్థలి వరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రూట్ మ్యాప్‌ను తయారు చేయడం జరిగిందన్నారు. ప్రజలు, వీఐపీలు, ఇతరుల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేశామన్నారు. సభ కంటే ముందు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొంటారని వివరించారు. ఇందుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులకు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ సీఎం సభకు సంబంధించి పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రూట్ మ్యాప్ ప్రకారం హెలిప్యాడ్ నుంచి సభ స్థలి వరకు పటిష్ఠ బందోబస్తు ఏ ర్పాటు చేస్తున్నామని, వేదిక వద్ద సైతం ప్రత్యేక బలగాలను మోహరిస్తామని తెలిపారు. సీఎం పర్యటనలో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా పోలీసు శాఖ తరపున అవసరమన పూర్తి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్‌రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్‌రాథోడ్, తహసీల్దార్ శ్రీనివాస్, డీడబ్ల్యుఓ మిల్క, డీవైఎస్ఓ శ్రీనివాస్, ఆర్అండ్ ఈఈ నర్సయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న సీఎం సభా స్థలి ఏర్పాట్ల పనులు



జిల్లా కార్మిక శాఖ అధికారి ముత్యంరెడ్డి కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు దెబ్బడి అశోక్ కుటుంబ సభ్యులు

ఆధ్యాత్మిక మార్గంతో

మానసిక ప్రశాంతత

» జిల్లా కార్మిక శాఖ అధికారి ముత్యంరెడ్డి

తలమడుగు, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక మార్గంతోనే మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని సాయి మార్గమే సన్మార్గమని జిల్లా కార్మిక శాఖ అధికారి ముత్యం రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని సాయి లింగిలో నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ సాయిబాబా ఆలయ బ్రహ్మోత్సవాలు ఆయన పాల్గొని కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి మానవ జీవికి మానసిక ప్రశాంతత లేక ఎన్నో వ్యాధులతో సతమతమవుతున్నారన్నారు. మనిషికి మానసిక ప్రశాంతత లభించాలంటే ఆధ్యాత్మికకు మార్గంతోనే లభిస్తుందన్నారు. మారుమూల గ్రామంలో ఇంత మంచి సాయిబాబా ఆలయం నిర్మించడం ఎంతో అభినందనీయమన్నారు. ఇందులో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు అశోక్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

కొనుగోళ్లకు



ఎగనామ్‌మం

- » తొమ్మిదేళ్లుగా ట్రయల్ రన్ బేస్‌లోనే నామ్ కొనుగోళ్ల ప్రక్రియ
- » పరిస్థితులు అనుకూలించడం లేదంటూ చేతులెత్తేసిన మార్కెటింగ్ శాఖ
- » ఈ సారి పాత పద్ధతిలోనే కొనుగోళ్లు చేస్తున్న అధికారులు
- » అందుబాటులో లేని నాణ్యత పరికరాలు, మార్కెట్ యార్డులు
- » ఆన్‌లైన్ అమ్మకాలపై అవగాహన లేక ఆసక్తి చూపని రైతులు

ఆదిలాబాద్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): రైతులు పండించిన పంటలను దేశవ్యాప్తంగా అమ్ముకునేందుకు అవకాశం కల్పించి పంట కొనుగోళ్లను పారదర్శకంగా చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ వ్యవసాయ మార్కెట్ (నామ్) విధానానికి 2016 ఏప్రిల్ 14న శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో 44 మార్కెట్లను దేశవ్యాప్తంగా ఉన్న మార్కెట్లతో అనుసంధానం చేశారు. దీంతో మార్కెట్ విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేసింది. ప్రధానంగా రబీ, వానకాల సీజన్‌లో పత్తి, సోయా, కంది, శనగ పంటలు సాగవుతాయి. రాష్ట్రంలోనే అతిపెద్ద మార్కెట్‌గా పేరుగాంచిన ఆదిలాబాద్ మార్కెట్‌లో నామ్ విధానం ద్వారా పంటలను కొనుగోలు చేసేందుకు గత ప్రభుత్వ హయాంలోనే చర్యలు చేపట్టారు. తరచూ సర్వర్ మొరాయించడంతో నామ్ కొనుగోళ్లకు ఎగనామం పెట్టారు. గడిచిన తొమ్మిదేళ్లుగా ట్రయల్‌రన్ బేస్‌లోనే కొనసాగడంతో పాత పద్ధతిలోనే వ ూళ్లీ పత్తి కొనుగోళ్లను చేపడుతున్నారు. ఈ విధానంపై రైతుల్లో సరైన అవగాహన లేక పోవడమే ప్రధాన సమస్యగా మారుతుంది. క్షేత్ర స్థాయిలో భిన్నమైన పరిస్థితులు ఉండడంతో ప్రభుత్వ లక్ష్యం నేరవేరడమే లేదంటున్నారు.

దళారులకు చెక్ పెట్టేందుకే

దళారి వ్యవస్థను నిర్మూలించి నేరుగా రైతు తనకిష్టమైన ధరలకు పంట ఉత్పత్తులను అమ్ముకునే విధంగా కేంద్ర ప్రభుత్వం నామ్ పోర్టల్‌ను ప్రారంభించింది. మొదట దేశవ్యాప్తంగా

(తరువాయి 6వ పేజీలో..)

నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే మద్దతు

కేంద్ర ప్రభుత్వం రైతులకు నామ్ విధానం ద్వారా పంట ఉత్పత్తులను అమ్ము కునే వెసులుబాటును కల్పించింది. దీని ద్వారా వ్యవసాయం లాభసాటిగా మారుతుందని భావించింది . చేతికి వచ్చిన పంటలను ఆదరబాధరగా మార్కెట్‌కు తరలించి అమ్ముకోవడంతో నష్టం వాటిల్లుతుంది. మొదట శ్యాంపుల్‌గా పంట దిగుబడులను మార్కెట్‌కు తరలించి అధికారుల పర్య వేక్షణలో నాణ్యత ప్రమాణాలను చేపట్టాలి. ఆ తర్వాతనే సరైన ధర వచ్చినప్పుడు పంట దిగుబడులను మార్కెట్‌కు తరలించి అమ్మేసుకోవాల్సి ఉంటుంది.

నామినేషన్ కేంద్రం పరిశీలన

బోథ్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కుసులాపూర్ గ్రామంలో నామినేషన్ కేంద్రాన్ని సోమవారం బోథ్ ఎంపీడీవో రమేష్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నామినేషన్లు వేసేందుకు సరైన వసతులు కల్పించాలని గ్రామ కార్యదర్శి అశోక్‌కు సూచించారు. మండలంలో 21 గ్రామ పంచాయతీలలో ఒక వంద 82 వార్డులకు ఆరు క్లస్టర్లలో బోథ్ కుచాలాపూర్ కౌట, మర్లపల్లి, బాబరతాండ పరిధిలో ఈ నెల మూడు నుంచి మూడు రోజుల పాటు నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులు కావాల్సిన ధృవపత్రాలు సిద్ధం చేసుకుని నామినేషన్ దాఖలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీవో రాజకుమార్, ఈసీ మధు, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులున్నారు.



కుసులాపూర్‌లో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది
డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
ప్రమాదాలకు కారణం సుదీర్ఘ ప్రయాణమేనా
» బెంగళూరు నుంచి హర్యానా బస్సులకు తరచుగా ప్రమాదాలు
7

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

» గ్రామాల్లో పోలీసుల కవాతు



నాగాపూర్‌లో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

ఉట్నూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మడావి ప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ ప్ర వీణ్‌కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని నాగాపూర్, హస్నాపూర్, చందూరి గ్రామాలలో పోలీసుల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులు తమ తమ ప్రచారాన్ని నిర్వమించుకోవాలని ఓటర్లను మభ్యపెట్టవద్దన్నారు. శాంతి భద్రతల సమస్యలను పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ప్రజలందరు పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాల అభివృద్ధి కోసం పాటుపడే వారిని ఎన్నుకోవాలని కోరారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- » నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్త వహించాలి
- » బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు

నేరడిగొండ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే ఏకైక లక్ష్యంగా కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం నేరడిగొండలోని తన నివాసంలో బజార్‌హత్నూర్, నేరడిగొండ మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ నిర్ణయించిన, మద్దతు తెలిపిన అభ్యర్థులే ఎన్నికల బరిలో ఉండేలా కార్య కర్తలు బాధ్యత తీసుకోవాలన్నారు. పార్టీ సూచించిన అభ్యర్థి గెలుపు కోసం అంతా కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. అనవసర పోటీకి తావివ్వకుండా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండేలా కార్యకర్తలు చొరవ తీసుకోవాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. అలాగే, నామినేషన్ల దాఖలు ప్రక్రియ అత్యంత కీలకమని, నామినేషన్లు వేసేటప్పుడు ఎలాంటి సాంకేతిక పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు సాగి సత్తా చాటాలని ఆయన కోరారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

శబరిమాత ఆశ్రమ 30వ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ మండలంలోని బుద్దికొండ గ్రామ శివారులో ఉన్న పరమహంస సద్గురు శబరి మాత ఆశ్రమ 30వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శబరిమాతను భక్తిశ్రద్ధలతో దర్శించుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ పూజారి శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు.

దివ్యాంగుల సమస్యల

పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- » జిల్లా కలెక్టర్ రాజార్షిషా
- » దివ్యాంగుల క్రీడోత్సవాలు ప్రారంభం

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తార ని జిల్లా కలెక్టర్ రాజార్షిషా అన్నారు. సోమవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జి ల్లా స్థాయి దివ్యాంగుల క్రీడోత్సవాలను ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజార్షిషా మా ట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహిస్తే సవ్యాంగులతో సమానంగా రాణిస్తారన్నారు. అందుకే వారి కోసం ప్రత్యేకంగా దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో రన్నింగ్, షాట్‌పుట్, క్యారం తదితర విభాగాల్లో దివ్యాంగులకు పోటీలు జరిగాయి. గెలుపొందిన వారికిఅంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున బహుమతులను అందిస్తామన్నారు. అదే విధంగా వారి సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించామని, ఇటీవల దివ్యాంగుల భవనం కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. సమస్యలను తెలుసుకోవడానికి త్వరలో కమిటీ కూడా వేశామన్నారు. ఇందులో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డీడబ్ల్యుఓ మిల్క, డీవైఎస్ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సారథికి సవాల్
» ఛాలెంజింగ్‌గా మారనున్న స్థానిక ఎన్నికలు
» మూడు సెగ్మెంట్ల నేతలతో మంతనాలు షురూ
8



బజార్ హత్నూర్ తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌కు మెమోరాండం అందజేస్తున్న భవన కార్మికులు

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో సమస్యలు తొలగించాలి

బజార్ హత్నూర్, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారికి అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అడ్డుగా ఉన్న పలు సమస్యలను వెంటనే తొలగించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కీర్తి రమణ అన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు, ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి సోమవారం తహసీల్దార్ శ్యాంసుందర్‌కు మెమోరాండం అందజేశారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక దొరకక 75 శాతం ఇళ్లు నిలిచిపోయాయన్నారు. కాగా గతంలో ట్రాక్టర్ ఇసుక రూ. 5,500 ఉంటే ప్రస్తుతం 7,500లుగా పెంచి అమ్ముతున్నారన్నారు. అంతేకాకుండా ఇసుక వాహనాలు గ్రామాలకు వచ్చేంత వరకు సంబంధిత అధికారులు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, శంకర్, రోహిదాస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బెంబేలెత్తిస్తున్న చలి

- » బజార్‌హత్నూర్‌లో 11.0 డిగ్రీల ఉష్ణోగ్రత
- » వాతావరణంలో మార్పులు

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా వాతా వరణంలో చోటు చేసుకుంటున్న అనూన్య మార్పులతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడి పోయి చలి పంజా విసురుతుంది. రాత్రి ఉష్ణోగ్రతలు ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో రాబోయే రోజుల్లో ఎలా ఉండబోతుందోనని జనం బెంబేలెత్తిపోతున్నారు. జిల్లాలో మూడు కాలాలు విపరీతంగానే ప్రభావం చూపడంతో కాలానికి అనుగుణం గా ప్రజలు జీవనం సాగిస్తున్నారు. ప్రతి యేటా డిసెం బరులో జిల్లాలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడి పోతు న్నాయి. అయితే ఈ సారి కూడా చలి తీవ్రత విపరీతంగా నే ఉండబోతుందని వాతావరణ నిపుణులు పేర్కొంటు న్నారు. సోమవారం జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 27.8 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 9.2 డిగ్రీలుగా నమోదైం ది. బజార్ హత్నూర్‌లో 11.0, తలమడుగు బరంపూర్‌లో 12.0, బోథ్ పొచ్చెరలో 12.1, సాత్నాలలో 12.2, నేరడగొండలో12.9 తాంసిలో 13.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా వారం రోజులుగా జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత విపరీతంగా పెరిగిపోతుంది. సాయంత్రం 5గంటలకే చల్లటి ఈదురు గాలులతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. సాయంత్రం వేళల్లో త్వరగానే పనులను ముగించుకొని ఇంటికే పరిమిత మవుతున్నారు. ఉదయం 10 గంటల వరకు జనం బయటకు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రధానంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, పాల వ్యాపారులు చలి తీవ్రతతో ఇబ్బందులకు గురవుతున్నారు.అలాగే జిల్లాలోని గిరిజన గ్రామాలు చలి తీవ్రతతో వణికి పోతున్నాయి. ఉదయం, సాయంత్రం ఉన్ని దుస్తులు ధరించనిదే బయ టకు వెళ్లేందుకు వీలు పడడం లేదు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే

చర్యలు

» స్టేట్ ఎలక్షన్ పరిశీలకుడు వెంకన్న



భీంపూర్ మండలం పిప్పల్‌కోటిలో హెల్ప్ డెస్క్ పరిశీలిస్తున్న రాష్ట్ర ఎన్నికల పరిశీలకుడు వెంకన్న

భీంపూర్, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని జీహెచ్ఎంసీ కమిషనర్, రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు వెంకన్న స్పష్టం చేశారు. ఆయన సోమవారం భీంపూర్ మండలంలో నామినేషన్ క్లస్టర్లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్, హెల్ప్ డెస్క్ పని తీరును పరిశీలించారు. అధికారులు సిబ్బంది కచ్చితంగా నిబంధనలు పాటిస్తూ బాధ్యతగా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయని అభ్యర్థులను అడిగి తెలుసుకున్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్ఓ నరేందర్‌రాథోడ్

హెచ్ఐవీకి చికిత్స లేదు..

నివారణ ఒక్కటే మార్గం

» డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి):ఎయిడ్స్‌కు మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని డీఎంహెచ్‌వో డాక్టర్‌నరేందర్‌రాథోడ్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి చేపట్టిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని పలు చౌక్‌ల గుండా సాగింది. ర్యాలీలో ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ ఎయిడ్స్‌కు చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గమన్నారు. గతంలో ప్రాణాత్మక వ్యాధిగా ఉండేదన్నారు. ఏఆర్‌టీ మందులు తీసుకుంటు దీన్ని దీర్ఘకాలిక వ్యాధుల పరిగణిచ్చవచ్చని తెలిపారు. మారుతున్న జీవన శైలిలో నిత్యం వ్యాయామం, యోగా లాంటి చేస్తూ రోగాల భారీన పడకుండా ఉండాలని సూచించారు.ఇందులో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి వైసీ శ్రీనివాస్, జిల్లా మలేరియా అధికారి శ్రీకాంత్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మీ సేవ కేంద్రం వద్ద బారులు

మీ సేవ సర్వీస్ సెంటర్ల వద్ద

బారులు

» డిజిటల్ సేవల కోసం పడిగాపులు

నేరడిగొండ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నేరడిగొండ స్థానిక సంస్థల (సర్పంచ్) ఎన్నికలు రావడంతో సర్పంచ్ ఆశాహులు కుల ధ్రువీకరణ పత్రాల కోసం పరుగులు తీస్తున్నారు. అలాగే విద్యార్థులు స్కాలర్ షిప్ కోసం దరఖాస్తులు చేసుకోవాలంటే కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసంపడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి లేదా ఆధార్ అప్‌డేట్‌ల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో సేవా కేంద్రాలకు తరలివస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, ఆధార్ సేవలు ఇతర ధృవీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రం వద్ద వినియోగదారులు తమ వంతు కోసం వేచిచూస్తున్నారు. అధికారులు స్పందించి సర్వర్ వేగం పెంచాలని లేదా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరందుకున్నాయి. సోమవారం కంది శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బీంసారి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి, బీఆర్ఎస్‌కు చెందిన ముస్కుకృష్ణ పోరెడ్డి కిషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో బీంసారి సర్పంచ్‌గా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఇందులో గిమ్మసంతోష్, మునిగెల విఠల్, గుడిపెల్లినగేష్, లోక ప్రవీణ్‌రెడ్డి, చరణ్ గౌడ్, రఫీక్, అజయ్, సుధాకర్‌గౌడ్, బిక్కిగంగన్న, కోల నర్సింహులు, మంచాల మల్లయ్య, అంబదాస్, సుఖేందర్, ప్రభావతి, శ్రీలేఖ, ఆశమ్మ, జుబేద, షబానా పాల్గొన్నారు.

లఖంపూర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు రక్త పరీక్షలు

నేరడిగొండ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లఖంపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ క్యాంప్‌ను ఏర్పాటు చేశామని డాక్టర్ సద్దాం అన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది విద్యార్థినుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. ప్రధానంగా లివర్, కిడ్నీ పనితీరు తెలుసుకోవడానికి ఈ పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎ. సంతోష్, ఎల్.టి, ఉత్తమ్ సింగ్, ఫార్మసిస్ట్ ఓం ప్రకాష్, ఏ.ఎన్.ఎం సుజాత తదితరులు పాల్గొన్నారు.


లఖంపూర్‌లో విద్యార్థినులను రక్త పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

భక్తిశ్రద్ధలతో గీతా జయంతి వేడుకలు


కౌట(బి) శబరిమాత ఆశ్రమంలో ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


పాచ్చెరలో పల్లకి ఊరేగింపు


తలమడుగులో భక్తులకు పుస్తకాలను పంపిణీ చేసిన దృశ్యం

బోథ్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో గీత జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాసాగించారు. గీత జయంతి రోజున సద్గురు శబరిమాత జన్మదినం కావడంతో శబరిమాత ఆశ్రమాలలో భక్తులు జన్మదిన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని కౌట(బి)గ్రామ శబరిమాత ఆశ్రమంలో జన్మదిన వేడుకలు సందర్భంగా ధ్వజారోహణ జెండా ఎగురవేసే కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం శబరిమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని పొచ్చెర గ్రామంలో శబరిమాత భక్తులు పల్లకి ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు రామనామ సంకీర్తన చేస్తూ పల్లకిని ఊరేగించారు. మండలంలోని శబరిమాత ఆశ్రమాల్లో గీతా జయంతి వేడుకలు చేపట్టారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్: బజార్ హత్నూర్‌లోని సరస్వతీ శిశుమందిర్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం గీతా జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు చేసి భగవద్గీత పారాయణం నిర్వహించారు. ప్రతీ ఇంటిలో గీతా గ్రంథం ఉండాలని, గీతా పఠనంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రధానాచార్యులు ఒర్సి రమణ, ఆచార్యులు సంపత్‌లు వివరించారు. విద్యార్థులు ప్రత్యేక వేషధారణలతో గీతా శ్లోకాలు పఠించి ఉపన్యాసాలు అందించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేశధారణ, శ్లోకాలు అందరిని ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్షుడు చట్ల ఉత్తం, సింగల్ విండో డైరెక్టర్ చట్ల విసీల్ కుమార్, ఆచార్య బృందం పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఇచ్చోడ మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సోమవారం భగవద్గీత జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. కురుక్షేత్ర సంగ్రామంలో శ్రీకృష్ణుడు అర్జునునికి ఉపదేశించిన భగ వద్గీతలోని అష్టాదశ శ్లోకి గీత శ్లోకాలను విద్యార్థులతో పాటు ఆచార్యులు పఠించారు. అనంతరం విద్యార్థులకు భగవద్గీత యొక్క గొప్పతనాన్ని విశిష్టతను పాఠశాల ప్రధానాచార్యులు సంతోష్‌కుమార్ విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఆచార్య బృంద సభ్యులు ఉషా రాణి, భారతి, సుజాత, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


బజార్ హత్నూర్‌లో శిశుమందిర్ చిన్నారుల గీతోపదేశం సన్నివేశం

భగవద్గీతను ఆచరించాలి

» మఠాధిపతి యోగానంద సరస్వతి

ఆదిలాబాద్‌అర్బన్: అన్ని వేదాల సారమైన భగవద్గీతను చదివి ఆచరణలో పెడితే జీవితంలో సత్ఫలితాలను పొందవచ్చని యోగానంద సరస్వతి తెలి పారు. జిల్లా కేంద్రంలోని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠంలో సోమవారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచే శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు జరపగా గీత సారాంశాన్ని భక్తులకు వివరించారు. శ్రీకృష్ణ భగవానుడికి ప్ర త్యేక పూజలు చేసి ఆరాధించారు. గీతా సమాజం ఆధ్వర్యంలో సంపూర్ణ భగవద్గీత పారాయణం, విష్ణు సహస్ర నామ పారాయణం చేపట్టి వాటి ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు.

గీత చూపిన మార్గంలో నడుచుకోవాలి

» సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీత వెంకట్

తలమడుగు, డిసెంబర్ 1 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ మానవులకి దారి చూపిన గీతా మార్గంలో ప్రతీఒక్కరు నడుచుకోవాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీత వెంకట్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పరమాంస సద్గురు పులాజి బాబా ధ్యాన కేంద్రంలో గీతా జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్య క్రమంలో సునీత వెంకట్ మాట్లాడుతూ మానవ జీవికి గీత ఎంతో అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని కోరారు. ప్రతిరోజు ప్రతిఒక్కరూ భగవద్గీత పట్టణంతో పాటు ధ్యానం చేయాలని కోరారు. ధ్యానం చేయడం వల్ల మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యంగా ఉంటారన్నారు. గీతా జయంతి సందర్భంగా తలమడుగు గ్రామానికి చెందిన కాటిపెల్లి లక్ష్మి దేవి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు భక్తులకు ఉచితంగా పూలాజి బాబా జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో పులాజి బాబా ధ్యాన కమిటీ అధ్యక్షుడు కాటిపల్లి సురేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు నీలగిరి అశోక్, ప్రధాన కార్యదర్శి సునీత రెడ్డి, గ్రామ పెద్దలు కోటిపల్లి అశోక్ రెడ్డి, కాటిపిల్లి కేశవరెడ్డి, ఉషారెడ్డి, బాగిడి భూమయ్య, రాధవ్వ, భోజమ్మా నారాయణ పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతం

» ఎమ్మెల్యే పాయల శంకర్
» పార్టీలో పలువురి చేరిక

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలపడుతుందని,దానికి నిదర్శనమే ఇతరపార్టీల నుంచి బీజేపీలోకి వలస రా వడమని ఎమ్మెల్యే పాయలశంకర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి గ్రామానికి చెందిన చాకటి పురుషోత్తం, ఐటీడీఏ చైర్మన్ బీంరావ్, తాజా మాజీ వార్డు సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పాయలశంకర్ పార్టీ కండువాలు వేసి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయలశంకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతం అవుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్రమో దీ గ్రామాల అభివృద్ధికి అనేక నిధులు విడుదల చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్లు విడుదల చేస్తే ఆదిలాబాద్‌కు వందల కోట్లు వస్తున్నాయన్నారు. గ్రామాలను అభివృద్ధి చేసుకునేలా ఆయా పార్టీలకు చెందిన దాదాపు 200 మంది బీజేపీలో చేరారని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ప్రత్యేకంగా ఆ గ్రామాన్ని అభివృద్ధి చేసేలా 25లక్షల రూపాయల నిధులను ప్రత్యేకంగా కేంద్రం నుంచి తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. ఇందులో బీజేపీ నాయకులు ముకుంద్, అశోక్, సోమన్న, స్వామి, మనోజ్, వెంకటరమణ, మల్లన్న పాల్గొన్నారు.

కొనుగోళ్లకు..

(5వ పేజీ తరువాయి...)


పాతపద్ధతిలో పత్తిని తూకం వేస్తున్న అధికారులు

585 మార్కెట్లను అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టు కుంది. మొదటి దశలో ఒకే మార్కెట్‌లో జరిగే క్రయ విక్రయాలను నమోదు చేస్తూ పంట కొనుగోళ్లను చేపట్టారు. రెండో దశలో రాష్ట్రంలోని 44 మార్కెట్లను అనుసంధానం చేస్తూ కొనుగోళ్లను చేపట్టాలని నిర్ణయించారు. మూడవ దశలో ఒకటి, రెండో దశల్లోని సమస్యలను అధిగమించి పూర్తి స్థాయిలో దేశవ్యాప్తం గా ఉన్న మార్కెట్లను అనుసంధానం చేయాలని భావించారు. కాని ఏళ్లు గడుస్తున్న ఒకటి రెండు దశలను దాటి అడుగు ముందుకు పడడం లేదు. అధికారుల అలసత్వం, అన్నదాతల అవగాహన రాహిత్యంతో నామ్ విధానం అమలుపై అధికారులు చేతులేత్తేశారు.

పత్తాలేని నాణ్యత పరిశీలన కేంద్రాలు

ఈ-నామ్ విధానం ద్వారా పంటల కొనుగోళ్లు చేయాలంటే మొదట పంట నాణ్యత పరిశీలన కేంద్రాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సి ఉంది. రైతులు పండించిన పంట ఏ మేరకు నాణ్యతగా ఉందో 9 రకాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంది. ఈ వివరాల ఆధారంగానే ఇతర రాష్ట్రాల వ్యాపారులు ఆన్‌లైన్ విధానం ద్వారా పంటలను కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. అలాగే నాణ్యతకు సరిపడా ధర నిర్ణయం చేసే వెసులుబాటు ఉంది. ఇప్పటివరకు నాణ్యత ప్రమాణా లను నిర్ణయించే కేంద్రాలను ఏర్పాటు చేయలేదు. అలాగే అవసర మైన నాణ్యత పరికరాలు అందు బాటులో లేవు. రైతులు మార్కెట్‌కు తరలించిన పంటను పరిశీలించేందుకు సమయం అవసరం ఉంటుంది. దీంతో సరిపడా మార్కెట్ యార్డు స్థలం కూడా అందుబాటులో లేక పోవడంతో నామ్ విధానం అమలుకు అడుగడుగునా ఆటంకాలే ఏర్పడ్డాయి. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో నామ్ ద్వారా కొనుగోలు చేపట్టేందుకు మరో వందఎకరాల స్థలం అవసరం ఉంటుందని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అకస్మాత్తుగా కురిసే వర్షాల నుంచి పంటలను కాపాడుకునేందుకు సరిపడ గిడ్డంగి వసతులు కూడా లేక పోవడంతో ఈ విధానం అమలు కష్టసాధ్యమవుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

పాత పద్ధతిలోనే కొనుగోళ్లు చేస్తున్నాం..

● గజానన్ (మార్కెట్ అధికారి, ఆదిలాబాద్)



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నామ్ విధానంతో పలు రకాల ఇబ్బందులు తలెత్తడంతో పాత పద్ధతిలోనే కొనుగోలు చేస్తున్నాం. సమస్యలను అధిగమించేందుకు మరింత సమయం పడుతుంది. ఈ విధా నం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. పండించిన పంటలను నేరుగా ఇంటి నుంచే అమ్ముకునే పరిస్థితి ఉంటుం ది. రైతుల నుంచి ఎలాంటి కమిషన్, తరుగును కట్ చేయాల్సిన అవసరం లేదు. సమయం వృథా కాకుండా కొనుగోళ్లను వేగవంతం చేసే అవకాశం ఉంటుంది. దీని పై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నాం.

జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిజ్ఞ

ఉట్నూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) ఎయిడ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ధనరాజ్ ఎయిడ్స్ మహమ్మారి దాని వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సువర్ణ, శ్రీలత, గణేష్, తిరుపతి, సుజాత, అశ్విన్, సుధాకర్, విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన నామినేషన్‌లు


లింబా (కే) గ్రామంలో నామినేషన్ వేస్తున్న సర్పంచ్ అభ్యర్థి

కుంటాల, డిసెంబరు, 1 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా సోమవారం నామినేషన్ల పర్వం కొనసాగింది. మండల కేంద్రం కుంటాలతో పాటు అంబకంటి, ఓలా, కల్లూరు, లింబా (కే) నామినేషన్ కేంద్రాలలో అధికారులు సర్పంచ్, వార్డు సభ్యుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. సోమవారం సర్పంచ్ అభ్యర్థుల కోసం 26 నామినేషన్లు రాగా వార్డు సభ్యుల కోసం 74 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

సోన్ : పంచాయతీ ఎన్నికల్లో రెండో విడతకు సంబంధించిన రెండోరోజు మండలంలో భారీగా నామినేషన్ దాఖలు అయ్యాయి. మండలంలో 14 సర్పంచ్‌లు, 132 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనుండగా సోమవారం సర్పంచ్ స్థానాలకు 37, వార్డు స్థానాలకు 102 చొప్పున నామినేషన్ పత్రాలు వచ్చాయి. రెండు రోజులు కలిపి సర్పంచ్ స్థానాలకు 44, వార్డు సభ్యులకు 116 నామినేషన్లు దాఖలు అయ్యాయి. రెండోవిడత నామినేషన్లకు మంగళవారం సాయంత్రం వరకు గడువు ముగియనుంది.

నామినేషన్ పత్రాలను సమగ్రంగా పరిశీలించాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సాగర్‌రెడ్డి

కుబీర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : వార్డు మెంబర్, సర్పంచ్ పదవికి పోటీచేసే అభ్యర్థుల నుంచి స్వీకరించే నామినేషన్ పత్రాలను సమగ్రంగా పరిశీలించిన తర్వాతే అధికారులు అభ్యర్థుల నుంచి స్వీకరించాలని ఎంపీడీవో గంగాసాగర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల జీపీ కార్యదర్శులు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ పత్రాల స్వీకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. క్లస్టర్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో నామిని అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోనికి అనుమతించాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో ఎంపీవో బీమేష్, జీపీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గీతా జయంతి


రబీంద్రలో గీతా జయంతి



మాట్లాడుతున్న పద్యకవి వెంకట్

ముథోల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్‌లోని రబీంద్ర ఉన్నత పాఠశాలలో సోమవారం గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్యక్రమానికి సంస్కృత భాష ప్రచార సమితి, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ పద్యకవి బి. వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సమాజ హితకారిణి శ్రీమద్భగవద్గీత అని, సమాజం సమస్యలను ఇది రూపుమాపుతుందని పేర్కొన్నారు. భారతీయ ఉత్తమ గ్రంథాల్లో శ్రీమద్భగవద్గీత ఒకటని అన్నారు. పాఠశాల చైర్మన్ బీమ్ రావు దేశాయ్, డైరెక్టర్ పోతన్న యాదవ్, కరస్పాండెంట్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ జాదవ్ ప్రతాప్, పాఠశాల ఇన్‌చార్జీలు బి. సంధ్య, పి. గంగాధర్, హేమలత, ఉపాధ్యాయులు సిద్ధి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్ : నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠశాలలో గీతా జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విజయ విద్యార్థులు భగవద్గీతలోని శత శ్లోకాలను (100 శ్లోకాలు) సామూహిక పారాయణం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల జనరల్ సెక్రటరీ, నిర్మల్ డిస్ట్రిక్ట్ ఒలంపిక్ చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య మాట్లాడుతూ... ఈరోజు మనం గీతా జయంతిని జరుపుకుంటున్నాం. గీతా జయంతి అనేది భగవద్గీత జన్మదినం. అంటే శ్రీకృష్ణుడు అర్జునుడికి కురుక్షేత్ర యుద్ధ రంగంలో ఉపదేశించిన ఆ దివ్య జ్ఞానం ప్రపంచానికి అందిన రోజు అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ట్రెజరర్ ఆడెపు సుధాకర్, కరస్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సీరం విజయలక్ష్మి, ఆమెడ కిషన్, ప్రధానోపాధ్యాయులు సామ మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ముథోల్ : మండల కేంద్రమైన ముథోల్‌లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో సోమవారం గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి సంస్కృత భాష ప్రచార సమితి, ఆది లాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ పద్యకవి బి. వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సమాజ హితకారిణి శ్రీమద్భగవద్గీత అని, సమాజం సమ స్యలను ఇది రూపుమాపుతుందని పేర్కొన్నారు. భారతీ య ఉత్తమ గ్రంథాల్లో శ్రీమద్భగవద్గీత ఒకటని అన్నా రు. నేటి సమాజానికి ఇది మార్గదర్శి గ్రంథమని అన్నారు. పాఠశాల చైర్మన్ బీమ్ రావు దేశాయ్, డైరెక్టర్ పోతన్న యాదవ్, కరస్పాండెంట్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ జాదవ్ ప్రతాప్, పాఠశాల ఇన్‌చార్జీలు బి. సంధ్య, పి. గంగాధర్, హేమలత, ఉపాధ్యాయులు సిద్ధి నర్సయ్య, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల : కల్లూరు వాసవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సోమవారం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు గీతా శ్లోకాలు ఆలపించారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు జానకిరామ్ తన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ మాట్లాడారు.


విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలు పంపిణీ చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్


భైంసాలో భగవద్గీత శ్లోకాలను పఠిస్తున్న విద్యార్థులు

బాసరలో దత్తజయంతి ఉత్సవాలు

బాసర, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతి అమ్మవారం ఆలయంలో దత్తాత్రేయ ఉత్సవాలు జరుగుతున్నాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమ్మవారి క్షేత్రం గురు చరిత్ర యందు గల 14వ ఆధ్యాయం జరిగిన చోట ఏకముఖి దత్తాత్రేయ ఆలయం లో శ్రీ నృసింహ సరస్వతి సాయం దేవ్ సేవాసమితి ఆధ్వర్యంలో గురుపౌర్ణమి ఉత్సవాలు నిర్వహించారు. సందర్భంగా అఖండ గురు చరిత్ర పారాయణం జరుగుతుంది. దీంట్లో భాగంగా పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.


సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

రేపటి మహా ధర్నాను విజయవంతం చేయండి


కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

నిర్మల్ టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే - ఐజేయూ) సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ డిమాండ్ల సాధన కోసం డిసెంబరు 3వ తేదీన హైదరాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ వద్ద గల రాష్ట్ర సమాచార శాఖ కార్యాలయం ఎదుట మహాధర్నాను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా స్పెషల్ మీడియా కన్వీనర్ టి.యోగేష్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శులు జల్దా మనోజ్, సట్ల హనుమాన్లు, సభ్యులు జహీర్ హైమద్, బి. భానుచందర్, డీఎస్. మధు, ప్రసాద్, నరేష్, లింగేశ్వర్, రాజేశ్వర్, ఇంతియాజ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్‌పై జూమ్ మీటింగ్


జూమ్ సమావేశానికి హాజరైన జిల్లా ఎస్పీ, తదితరులు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2047 జూమ్ సమావేశం నిర్వహించారు. నిర్మల్ జిల్లా నుంచి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఈ జూమ్ సమావేశానికి హాజరై, జిల్లాలో అమలు చేస్తున్న మంచి పద్ధతులు, భద్రత చర్యలు, ప్రజా సేవల విస్తరణ కోసం చేపడుతున్న వినూత్న విధానాలను గురించి వివరించారు. అదే సమయంలో భవిష్యత్‌లో తెలంగాణను ఒక గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశగా పోలీస్ శాఖ పాత్ర, నూతన వ్యూహాలు, సాంకేతిక ఆధారిత సేవలు విస్తరణ వంటి అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. రాష్ట్రంలో ప్రజా భద్రతను మరింత బలోపేతం చేసి, స్మార్ట్, స్పందనాత్మక, పాదర్శక పోలీసింగ్ వైపు అడుగులు వేయడానికి ఈ సమావేశం కీలకంగా నిలిచిందని ఎస్పీ తెలిపారు. సమావేశానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఐపీఎస్ అధికారులు, డిప్యూటేషన్ యూనిట్ అధికారులు, చీఫ్ ఆఫీస్‌కు చెందిన స్టాఫ్ ఆఫీసర్లు హాజరయ్యారు. రాష్ట్ర భద్రత వ్యవస్థను బలోపేతం చేయడం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, భవిష్యత్తు పట్టణ, గ్రామీణ అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా పోలీసింగ్ విధానాలను మెరుగుపరచడంపై ఈ సమావేశంలో విస్తృత చర్చ జరిగింది.

ఇ'స్మార్ట్' ప్రచారం



- వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లే ప్రచార అస్త్రాలు
- కనుమరుగైన కరపత్రాలు, వాల్‌పోస్టర్‌లు

ఆదిలాబాద్ టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్మార్ట్‌ఫోన్‌ల రాకతో ఎన్నికల ప్రచారం కొత్తపుంతలు తొక్కింది. గతంలో ఎన్నికలు వచ్చాయంటే కరపత్రాలు, వాల్‌పోస్టర్‌లు, వాల్‌పెయింట్‌గ్స్‌తో ప్రచారం నిర్వహించేవారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను ఇస్తూ, వాల్‌పోస్టర్లను గోడకు అతికించేవారు. సర్పంచ్ అభ్యర్థులకు సోషల్ మీడియానే ప్రధాన ప్రచార అస్త్రంగా మారింది.

ప్రచారం అంతా సోషల్‌మీడియాలోనే..

పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేంత వరకు సోషల్‌మీడియాలో అరకొరగానే ప్రచారం చేసుకున్న పోటీదారులు నోటిఫికేషన్ రాగానే సోషల్ మీడియాలో విస్తృత ప్రచారాన్ని ప్రారంభించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో స్టోరీలు పెడుతూ ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ఇక గ్రామ సభ్యుల ఫోన్ నంబర్‌లను తెలుసుకుని నిత్యం ప్రచార వీడియోలను ఓటర్ల మొబైల్ ఫోన్‌కు పంపిస్తూ పరోక్షంగా ఓట్లు అభ్యర్థిస్తున్నారు.

వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేస్తూ..

అంతేకాకుండా తమకు అనుచరులుగా ఉన్న నాయకుల ఫోన్‌లలో స్టేటస్‌లు పెట్టుకుని ప్రచారాలను నిర్వహిస్తున్నారు. పంచాయతీ పరిధిలోని వాట్సాప్ గ్రూప్‌లలో వీడియోలు, ఫొటోలు పంపిస్తూ ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. ఇప్పటివరకు గ్రామంలో చేసిన సేవలను, వాటికి సంబంధించిన ఫొటోలను వీడియోలుగా ఎడిట్ చేయించి, పాటలను జోడిస్తూ పంపిస్తున్నారు. కొందరు అభ్యర్థులు ఇప్పటికే తమ పేరుమీద పాటలను కూడా రాయించుకున్నారు. నిత్యం మెసెజ్‌లతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ల ద్వారా ప్రచారం చేస్తున్నారు. అనుచరులను వాట్సాప్ గ్రూప్‌లో చేర్చి ఎవరు ఏం చేయాలనేది నిర్ణయిస్తున్నారు. పంచాయతీ ఎన్నికలకు సోషల్‌మీడియాను అభ్యర్థులు వినియోగించుకుంటున్నారు.

ఎన్నికల సీజన్‌లో.. కాసుల వర్షం



గ్రామ పంచాయతీల్లో వసూలైన మొండి బకాయిలు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇన్నాళ్లుగా పేరుకుపోయిన మొండి బకాయిలు స్థానిక సంస్థల ఎన్నికల పుణ్యమా అని గంపగుత్తగా వసూల య్యాయి. గడిచిన రెండేళ్లుగా నిధులు లేక నిస్తేజంగా ఉన్న గ్రామ పంచాయతీ ఖాతాల్లో సర్పంచ్ ఎన్నికల కారణంగా కాసుల వర్షం కురిసింది. ఎన్నికల నియామవళిలో నామినేషన్ దాఖలు చేసే ప్రతి అభ్యర్థితో పాటుగా తనను ప్రతిపాదించే వ్యక్తులు కూడా గ్రామ పంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండకూడదు. ఇంటి పన్ను, నల్లా పన్నులాంటివి ఏవైనా కూడా పూర్తిగా చెల్లిస్తేనే సంబంధిత గ్రామ పంచా యతీ కార్యదర్శి నో డ్యూ సర్టిఫికెట్ అందజేస్తారు. దీంతో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థులతో పాటుగా ప్రతిపాదకులకు సంబంధించిన బకాయిలు మొత్తం చెల్లించేందుకు పంచాయతీల ఎదుట క్యూ కడుతుండటం గమనార్హం. పన్నుబకాయిలుచెల్లించడంతో గ్రామ కార్యదర్శి నో డ్యూ సర్టిఫికెట్లు చెల్లించిన వారికే మాత్రమే అందజేస్తున్నారు. దీంతో ఇన్నాళ్లు సిబ్బంది జీతాలకు డబ్బులు లేక వెలవెలబోయిన గ్రామ ఖాతాలు కాసులవర్షంతో కళకళళాడుతున్నాయి.

సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న జీఎస్టీ కమిషనర్



బాసరలో రాష్ట్ర జీఎస్‌టీ కమిషనర్

బాసర, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి):బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రాన్ని సోమవారం రాష్ట్ర జీఎస్‌టీ కమిషనర్ సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న వారిని అధికారులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారిని అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు.

పంచరత్న కీర్తనలతో అలరించిన శ్రీవాణి

- అభినందించి, సన్మానించిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే

భైంసా, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన శార్వాణీ సంగీత నృత్యానికేతన్ నిర్వాహకురాలు మియాపురం శ్రీవాణి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీ గణపతి ఆలయంలో నిర్వహించి అష్టదశ సహస్ర గళార్చణ కార్యక్రమంలో కీర్తనలతో అలరారించి ప్రత్యేకతను చాటుకుంది.. సోమవారం అక్కడి లక్ష్మీ గణపతి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మియాపురం శ్రీవాణి స్వామి వారి పంచరత్న కీర్తనలు, గణపతి స్తోత్రాలు, గురువాష్టకాలను వీణలు విందుగా స్తుతించి అందరిచే మన్ననలు పొందింది. సంబంధిత కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ అర్బన ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ కీర్తనలు, స్తోత్రాలు, అష్టకాలతో ప్రత్యేకతను చాటుకున్న మియాపురం శ్రీవాణిని అభినందించి ఘనంగా సన్మానించారు. ప్రశంసా పత్రాన్ని అందించి జ్ఞాపికలు బహూకరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నిర్మల్‌టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణ పద్మశాలి యువజన సంఘ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తలకొక్కుల నరహరి, ప్రధాన కార్యదర్శిగా సిలారి నవీన్, కోశాధికారిగా అయిట్ల జగదీష్, ఉపాధ్యక్షుడు గోదాస్తు రమేష్, రాంపల్లి రమేష్, గుమిడ్యాల భూషణ్, సంయుక్త కార్యదర్శిగా దామోజీ సాయి, కల్లూరి మురళి, ఉప కోశాధికారి గుద్దేటి అరవింద్, గౌరవ అధ్యక్షుడిగా నడిమెట్ల జగదీష్, బిట్లింగు నవీన్, భాస్కర్, వినోద్, శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ... సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కార్యవర్గ, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

నార్నూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉమ్రి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండలంలోని ఆంద్‌గూడ గ్రామానికి చెందన జాదవ్ నరేష్(18) అనే యువకుడు ఉమ్రి గ్రామంలో రాణా రంజిత్ అనే రైతు దగ్గర పంట పొలంలో పని మనిషిగా పని చేస్తుండే వాడని తెలిపారు. ఆదివారం రాత్రి అయన పొలంలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం పట్టివేత

తానూర్,డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం తానూర్‌లోని ఓ బెల్టు షాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు తెలుసుకున్న ఎస్సై నవనీత్‌రెడ్డి సోమవారం షాపుకు వెళ్లి తనిఖీ చేయగా 7.74లీటర్లు, రూ. 6360 విలువగల మద్యం పట్టుకున్నారు. సర్పంచ్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వలన మండల కేంద్రంతో పాటు మండలంలోని ఏ గ్రామంలోనైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే సీజ్‌చేసి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా 50వేలకు మించి నగదును తీసుకువెళ్లాలంటే సంబంధిత రసీదులు లేక పోతే సీజ్ చేయడం జరుగుతుందన్నారు.అనంతరం మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన జవుల(బి)గ్రామం వద్దవాహనాలు తనిఖీ చేశారు.

రోడ్డు ప్రమాదంలో బొలెరో వాహనం బోల్తా

బోథ్, డిసెంబరు1 (ఆంధ్రజ్యోతి):మండలంలోని పాట్నాపూర్ కరత్వాడ గ్రామాల మధ్య సోమవారం సాయం త్రం దున్నర గంటల ప్రాంతంలో పత్తి తీసుకొని బోథ్‌కు వస్తున్న బోలెరో వాహనం బొల్తాపడింది. వస్తున్న వాహనం బొల్తాపడడంతో నాలుగు పల్టిలు కొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. వాహనం అతివేగంగా రావడం వల్ల ఈ సంఘటన జరిగిందని అంటున్నారు. అయితే వాహనంలో కూర్చున్న సాయికుమార్ కరత్వాడ సుభాష్ మర్లపెల్లిలకు గాయాలయ్యాయి. వారిని ప్రభుత్వం ఆసుపత్రికి 108 వాహనంలో తీసుకువచ్చి ప్రాథమిక వైద్యం చేయడం జరిగింది. అనంతరం వారిని ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్సై శ్రీసాయి సందర్శించారు.

అర్లీ(టి) క్లస్టర్‌లో కరెంట్ కష్టాలు



కరెంటు లేక బయట నిరీక్షిస్తున్న అభ్యర్థులు

భీంపూర్,డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి) : ఆది లాబాద్ జిల్లా భీంపూర్ మండలం అర్లీ(టి) నా మినేషన్ క్లాస్టర్‌లో సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు కూడా విద్యుత్ సరఫరా లేక పోవడంతో నామినేషన్‌లు వేయడానికి వచ్చిన అభ్యర్థులు గంటపాటు నిరీక్షిస్తూనే ఉ న్నారు.అర్లీ(టి), అంతర్గవ్,తదితర గ్రామాలకు చెందిన సర్పంచులు,వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్ వేయడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈప్రాంతంలో విద్యుత్ తీగలు పడిపోవడంతోఈ అంతరాయం ఏర్పడినట్లు స్థానికులు చెబుతున్నారు.కాగా నామినేషన్‌లకు ఒకేరోజు గడువు ఉండటం చివరి రోజు కూడా పరిస్థితి ఇలాగే ఉంటే ఎంచెప్పేదని అభ్యర్థులు అంటు న్నారు. విద్యుత్ సరఫరా లేక నామినేషన్ ఆన్ లైన్‌ప్రక్రియ జరగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు తక్షణమే అన్ని క్లస్టర్‌లలో ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉంటే అర్లి(టి)లో జిల్లా స్థాయిలోనే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంన్నదున్న కరెంటు ఇబ్బందితో సిబ్బంది, అభ్యర్థులు కూడా చలికి వణికిపోతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుంది

డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

నిర్మల్ టౌన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా తనపై బాధ్యతలు ఉంచి పదవి కట్టబెట్టిన పార్టీ ఆదేశాలను జిల్లాలో పాటిస్తూ పార్టీ నేతల మధ్య సమన్వయంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని డీసీసీ అధ్యక్షుడు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే



శంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని రాజకీయ చైతన్యము, నిర్మల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పాత కొత్త తేడా లేకుండా జూనియర్, సీనియర్ నాయకులను సమన్వయం చేసుకుంటే పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పని చేస్తామన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించుకునే బాధ్యత సీనియర్ నేతలదేనని తేల్చి చెప్పారు. ఈనెల 4న ఉమ్మడి జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని, ప్రజలు ఆశీర్వాదంతో ప్రజాపాలన ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేస్తుందని, ప్రజల కోసం ఇచ్చిన ప్రతి హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు. జిల్లాలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే సత్తా కోల్పోయాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జున్ అలీ, పార్టీ నాయకులు ఎంబడి రాజేశ్వర్, సోమ భీమ్‌రెడ్డి, పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, ధర్మాజీ రాజేందర్, కృష్ణవేణి, రామ్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలున్నారు.అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు

సారంగాపూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. సోమవారం సారంగాపూర్ మండల కేంద్రంలో గల కార్యకర్తలతో సమావేశమై పంచాయతీలా సర్పంచ్‌ల ఎన్నికలపై పార్టీ నాయకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు పని చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను గుర్తుచేయాలని అన్నారు. ఈయన వెంట మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావు, నాయకులు బొల్లోజి నర్సయ్య, కార్యకర్తలున్నారు.

ఏకాభిప్రాయ సాధన కోసం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సమావేశం



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు

బోథ్, డిసెంబరు 1 (ఆంధ్రజోతి): నియోజకవర్గ కేంద్రమన బోథ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల చెందిన సర్పంచ్ ఆశావాహులైన అభ్య ర్థులతో స్థానిక ఎమ్మెల్యే జాదవ్‌అనిల్ సమావేశమయ్యారు. అయితే సమావేశంలో వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ బరిలో దిగేవారు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థుల అభిప్రాయాలను పరిశీలించడం జరిగింది. అయితే బోథ్ సర్పంచ్ స్థానానికి బరిలోకి దిగేందుకు నలుగురు పోటీ పడ్డా రు. అయితే అందులో నుంచి టికెట్‌ను ఆశిస్తున్న మహిళ అభ్యర్థి భర్త ప్రభుత్వ ఉద్యో గి అ యిన అతని తరఫున స్థానిక నాయకుడు ఒక రు మాట్లాడడం జరిగిందని తెలిసింది. అయి తే ప్రభుత్వ ఉద్యోగి భార్యకు టికెట్ ఇస్తే తాము 50లక్షల అయినా ఖర్చు చేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నట్లు సమాచారం బీఆర్ఎస్ మద్దతుతో బరిలోకి దిగే ఇద్దరు నాయకులు మీకు ఈమండలంతో పనిలేదు ఏదైనా ఉంటే మేము చూసుకుంటాం మీరు ఎందుకు జోక్యం తీసుకున్నారంటూ పేర్కొనడం జరిగిందనితెలిసింది. అయితే వాదనలు విన్నఎమ్మెల్యే ఈవిషయమ మళ్లీ చర్చిద్దాం అంటూ వెళ్లిపోయినట్లు సమాచారం.ఏది ఏమైనా బోథ్ సర్పంచ్ ఎన్నిక తీవ్ర పోటీ ఉందన్నారు.

ప్రమాదాలకు కారణం సుదీర్ఘ ప్రయాణమేనా?

- బెంగళూరు నుంచి హర్యానా బస్సులకు తరుచుగా ప్రమాదాలు



బోథ్ ఎక్స్‌రోడ్ వద్ద లారీనీ ఢీకొట్టిన హర్యాన బస్సు



సంఘటన స్థలంలో ఆదిలాబాద్ ఎస్పీ (ఫైల్)

బోథ్,డిసెంబరు1(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల ఉంచి వచ్చే స్లీపింగ్ కోచ్‌లను పరిశీలించి వాటి తెలంగాణ రాష్ట్రంలోకిరాకుండా చూడాలని స్లీపింగ్ కోచ్‌ల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయనిభావించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అయితే ప్రాంతాల నుంచి వచ్చే పలు సర్వీసులు ప్రమాదాల భారీన పడుతున్నాయి అనేది వాస్తవం.

బెంగళూరు నుంచి నేపాల్ సరిహద్దు వరకు

ప్రతి రోజు చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో నుంచి పదుల సంఖ్లో సర్వీసులు ప్రయాణికులను తీసుకొని ఉత్తర ప్రదేశ్, నేపాల్ సరిహద్దు వరకు ప్రయాణికులను తీసుకొని వెళ్తున్నాయి. అయితే ఆయా సర్వీసులలో స్థాయికి మించి ప్రయాణికులతో పాటు లగేజిని తీసుకొని వెళ్తుంటాయి.దాదాపు 2200కిలో మీటర్ల వరకు ప్రయాణికులతో సుదీర్ఘంగా వెళ్తుంటాయి.అయితే వాహనాలను నడిపే డ్రైవర్లు మధ్యలో రెస్ట్ తీసుకోకుండా వాహనాలను నడుపుతున్నాడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో బోథ్ కిన్వట్ మీదుగా వెళ్లే ఈ సర్వీస్‌లో రెండు సార్లు ప్రమాధాల భారీన పడ్డాయి.

చెక్‌పోస్టులు ఎత్తి వేయడంతో

రవాణా శాఖ చెక్‌పోస్టులను ఎత్తి వేయడంతో ఈ వాహనాలు రూటు మార్చి 44వ నెంబర్ జాతీయ రహదారి వెళ్తున్నాయి. దీంతో అక్రమంగా అధిక లోడుతో వెళ్తున్న ఈ వాహనాల పై పర్యవేక్షణ కరువు కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పరిశీలకులు అంటున్నారు. రవాణా శాఖ అధికారులు ఇకనైనా అక్రమంగా నడిపే వాహనాల పై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

క్రీడల్లో రాణించి పాఠశాల కీర్తిని పెంచాలి

- విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేసిన 2002-23 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అభినందనీయం : హెచ్ఎం పద్మ



విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసిన పూర్వ విద్యార్థులు

నేరడిగొండ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాల పేరును నిలబెట్టాలని నేరడిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2002-03 ఎస్.ఎస్.సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆకాంక్షించారు. తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలనే సంకల్పంతో, సోమవారం స్థానిక ఉన్నత పాఠశాలలో క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న సుమారు 20 మంది విద్యార్థులకు వారు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము విద్యనభ్యసించిన పాఠశాల రుణం తీర్చుకునేందుకు తమ వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందన్నారు. గతంలో కూడా పాఠశాలకు అనేక ప్రోత్సాహకాలు, బహుమతులు అందించామని గుర్తుచేశారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని, ప్రతిభావంతులకు తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల అవసరాల కోసం అడిగిన వెంటనే స్పందించి క్రీడా దుస్తులు అందించిన పూర్వ విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పవన్ కుమార్, భూమేష్, రాజు, శంకర్, శేఖర్, సోఫీ, రాజలింగు, రాజేందర్, రమేష్, నరేష్‌లతో పాటు. పాఠశాల పీడీ వెంకట రమణ, ఉపాధ్యాయులు జగదీశ్వర్ రెడ్డి, కిరణ్ కుమార్, రాజేందర్, తిరుపతి, సురేందర్, ఆనంద్ బాబు, జగదీష్, సుజాత, లక్ష్మి, పుష్పలత, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

ఒకరిపై పోక్సో కేసు నమోదు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి):12 సంవత్సరాల బాలికతో అసభ్య కరంగా సైగలు చేసి అసభ్యకరంగా ప్రవర్తించిన బంగారుగూడ చెం దిన మేకల సురేష్ (35) అనే వ్యక్తిపై నవంబర్ 30న ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. సోమవారం అతనిని ఆదిలా బాద్ రూరల్ ఎస్సై అలీమ్ రిమాండ్‌కు తరలించారు. రూరల్ సీఐ మాట్లాడుతూ ఎవరైనా బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవ ర్తించినచో పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ట్రాఫిక్ జామ్‌తో ప్రజలు పరేషాన్



ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులు

ఇచ్చోడ, డిసెంబరు, 1 (ఆంధ్రజ్యోతి): ఇచ్చోడ మండల కేంద్రంలోని కొమురం భీం చౌరస్తా, అంబేడ్కర్ చౌరస్తా, శివాజీ చౌరస్తాలలో ప్రజలతో పాటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. రహదారి విస్తరణలో భాగంగా రెండు వరుసల రహదారికి సమీపంలో ఉన్న వ్యాపారస్థులు, హోటళ్ల, తదితర దుకాణ సముదాయాల ముందు రోడ్డుపైనే వాహనాలను నిలపడం, డివైడర్ కోసం ఏర్పాటుచేసిన స్థలంలో వాహనాలు ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేస్తుండడంతో నిత్యం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఆ వాహనాలు రోడ్డుకు ఇరువైపులా అడ్డదిడ్డంగా నిలిపి సమీప దుకాణాలకు వెళ్తున్నారు. వాహనదారులు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ రోడ్డుపై వేలాదిగా వాహనాలు ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా కేంద్రాలతో పాటు ఇటు బజార్‌హత్నూర్, సోనాల, సిరికొండ, ఇంద్రవెల్లి, నేరడిగొండ, గుడిహత్నూర్ మండలాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ట్రాఫిక్ పోలీసులు పరిశీలించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

బెల్లూరి అయ్యప్ప ఆలయంలో ఆరట్టు పూజ



పూజలు చేస్తున్న పండితులు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో ఆరట్టు మహోత్సవం అత్యంత భక్తి శ్రద్ధల నడుమ కొనసాగింది. పట్టణ ప్రధాన వీధుల గుండా ఆదివారం పల్లకి శోభాయాత్ర వైభవంగా సాగింది. ఆలయంలో ప్రత్యేక పూజలతో స్వామిని ఆరాధించారు. వేలాదిగా హాజరైన దీక్షదారులు, భక్తుల సమక్షంలో శబరిమల మెల్ శాంతి బ్రహ్మ శ్రీ శంకరన్ నంబూత్రి నేతృ త్వంలో పూజాది క్రతువులు జరపడంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆరట్టు కార్యక్రమ నిర్వాహకులు సాయిని రవికుమార్‌తో పాటు వేలాదిగా భక్తులు హాజరు కాగా, ఆలయంలో భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం సాయం త్రం నుంచి ప్రారంభమైన పూజా కార్యక్రమాలు అర్ధరాత్రి వరకు కొనసాగాయి. మహా పడి పూజతోపాటు మెట్ల పూజ, అష్టాదశ మహా కలశ పూజలను అత్యంత భక్తి శ్రద్ధల నడుమ చేపట్టారు.

మహా పడిపూజ


నిర్మల్ చైన్‌గేట్: పట్టణంలోని నటరాజ్ నగర్‌లో తాజా మాజీ కౌన్సిలర్ సాధం స్వప్న అరవింద్ ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితులు తేజాచార్యులచే మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వాములందరూ భజన చేసి, బిక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, మాలధారణ స్వాములు, మహిళలు పాల్గొన్నారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కుంటాల,డిసెంబరు 1 : (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పోలీసు సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని భైంసా సీఐ నైలు అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో భాగంగా సోమవారం మండల కేంద్రం కుంటాలతో పాటు మండలంలోని అంబకంటి, లింబా (కే) నామినేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేయాలన్నారు.

మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

బోథ్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): సోనాల మండలంలోని చింతలబోరి గ్రామానికి చెందిన ఓ మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై శ్రీసాయి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం 12గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో అదే గ్రామానికి చెందిన సంజు అనే వ్యక్తి మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడని బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. సంఘటన జరిగిన విషయాన్ని గ్రామంలో పెద్ద మనుషుల దృష్టికి తీసుకు వెళ్లగా అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని పిలిపించగా తాను పంచాయతీకి రానని మీతో ఏదైతే అది చేసుకోండి అంటూ వెళ్లిపోవడం జరిగిందని బాధితురాలు తరఫున వ్యక్తులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



గ్రంథాలయాలను వినియోగించుకోవాలి

● సీనియర్ సివిల్ న్యాయాధికారి జి.రాధిక


గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న న్యాయాధికారి

నర్సాపూర్(జి), డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాలను వినియోగించుకోవాలని సీనియర్ సివిల్ న్యాయాధికారి జి.రాధిక అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ రామాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక గ్రంథాలయాన్ని నిర్మల్ సీనియర్ సివిల్ న్యాయాధికారి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ) సెక్రటరీ జి.రాధిక సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన న్యాయాధికారి రాధికకి స్థానికులు, ట్రస్ట్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. రామాలయ ద్వారం నుంచి ఎన్‌సీసీ విద్యార్థులు గౌరవ పూర్వకంగా స్వాగత వందనం పలికారు. భక్తులు, భజ నమండలి సభ్యులు పారవశ్యంతో ఆలపించిన పాటలు, భజనలతో ప్రాం గణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రంథాలయం ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సభలో జడ్జి జి.రాధిక మాట్లాడుతూ... గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. ఇవి సమాజాభివృద్ధికి మూలస్తంభాలు అని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్థులు, మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులను, సాధికారతను పెం చుకునేందుకు ఉద్దేశించిన వివిధ చట్టాల గురించి, వాటి ప్రాధాన్యత గురిం చి వివరించారు. ఉచిత న్యాయ సలహాలు పొందడం, చట్టపరమైన అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలిపారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్


ఎన్నికల వివరాలు అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

సారంగాపూర్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రెండోవిడత నామినేషన్ ఎన్నికల కేంద్రాన్ని సోమవారం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పరిశీలించి ఎన్నికల ఎలక్షన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ కేంద్రంలో విధులు నిర్వహించే అధికారులు పకడ్బందీగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈయన వెంట తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో లక్ష్మీకాంతారావు, ఎంపీవోలతో పాటు అధికారులు ఉన్నారు.

కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి


నిరసన తెలుపుతున్న రాజన్న

నిర్మల్ రూరల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : తన స్థలాన్ని కబ్జా చేసి బిల్డింగ్ నిర్మిస్తున్న కబ్జాదారునిపై చర్యలు తీసుకొని, తన భూమిని తనకు ఇప్పించాలని కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చినట్లు జాడిరాజన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... కడెం మండలంలోని పెత్తరపు గ్రామానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ జాడి రాజన్న ఇంటి స్థలాన్ని నచ్చన్ ఎల్లాపూర్ తండా నివాసి అజ్మీరాశేఖర్ కబ్జా చేసి బిల్డింగ్ నిర్మాణం చేస్తున్నాడని ఆరోపించారు. అధికారులు కాలయాపన చేయడాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపినట్లు తెలిపారు.

నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి



నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ గోవర్ధన్ రెడ్డి

సోన్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని సోన్ సీఐ గోవర్ధన్‌రెడ్డి సూచించారు. మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఎస్సై గోపి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

డీసీసీ అధ్యక్షుడిని సన్మానించిన శ్రీహరి రావు


డీసీసీ అధ్యక్షుడు వెడ్మబొజ్జును సన్మానిస్తున్న శ్రీహరి రావు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్‌ను మాజీ అధ్యక్షుడు, నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరి రావు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం అమెరికాలో ఉన్నందున డీసీసీ అధ్యక్షులను సోమవారం సత్కరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.


రెండో రోజు సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు

లోకేశ్వరం, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామ పంచాయతీలలో రెండోరోజు సర్పంచ్ ఎన్నికల నామినేషన్ కొనసాగింది. మొదటి రోజు రెండోరోజు మొత్తం సర్పంచ్‌కు నామినేషన్లు 75 అభ్యర్థులు నామినేషన్ వేశారు. అదేవిధంగా ఇప్పటి వరకు 76 మంది వార్డు మెంబర్లుగా నామినేషన్ వేశారు. రెండు రోజులు నామినేషన్‌లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా లోకేశ్వరం ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. లోకేశ్వరంలో సోమవారం ధార్వాడి కపిల్ పెద్ద ర్యాలీగా బయలుదేరి లోకేశ్వరంలోని గ్రామపంచాయతీలో నామినేషన్ వేశారు.

సారథికి సవాల్...

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడికి పంచాయతీ ఎన్నికలు సవాల్‌గా మారాయి. సీనియర్ల మధ్య సమన్వయం తీసుకురావడం కీలకం కానుంది. స్థానిక ఎన్నికల భారమంతా కొత్తగా అధ్యక్షునిగా నియమింపబడిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు భుజాలపైనే ఉండనుంది.

- ప్రతిష్ఠాత్మకం కానున్న పంచాయతీ ఎన్నికలు
- మూడు సెగ్మెంట్ల నేతలతో మంతనాలు షురూ
- అత్యధిక గ్రామాల్లో గెలుపు కోసం వ్యూహ రచన
- అందరితో సయోధ్యకు ప్రయత్నాలు...
- కొత్త పదవిలో మొదటి పరీక్ష


ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

నిర్మల్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : అనూహ్యంగా నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టబోతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జుకు లోకల్ బాడీస్ ఎలక్షన్ టాస్క్ మొదలు కాబోతుందంటున్నారు. నిర్మల్ జిల్లాలో ఆయన ఏకైక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఖానాపూర్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన బొజ్జు మొదటి నుంచి ఆ నియోజకవర్గానికి పరిమితమవుతూ వస్తున్నారు. అక్కడి అధికారిక కార్యక్రమాలల్లోనూ పార్టీ పరమైన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ జనంలో ఉంటున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన ఇప్పటివరకు నిర్మల్, ముథోల్ నియోజకవర్గాలలో ఆశించిన మేరకు పర్యటనలు జరపలేదు. జిల్లాస్థాయి సమావేశాలు జరిగినప్పుడు మాత్రమే ఆయన నిర్మల్ లో కనిపించేవారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులు చేసుకున్న ఆ పార్టీ సీనియ ర్ నాయకులను పక్కన పెట్టిన అధిష్ఠానం ఎమ్మెల్యే గా కొనసాగుతున్న వెడ్మబొజ్జుకు ఆ పదవిని కట్టబెట్టింది. దీంతో నిన్నటి వరకు ఆ పదవిని ఆశించిన పార్టీ సీనియర్ నేతలు ఒక్కసారి ఖంగుతిన్నారు. ఖానాపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే రూపంలో ఇప్పటికే ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ మళ్లీ అదే నియోజకవర్గానికి అధ్యక్ష పదవిని కట్టబెట్టడం పట్ల నిర్మల్, ముథోల్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేతలు ఒకింత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. డీసీసీ పదవిపై చాలా రోజుల నుంచి ఆశలు పెట్టుకున్న నాయకులను పక్కనపెట్టి అధిష్ఠానం ఎమ్మెల్యే బొజ్జుకు ఆ పదవి ఇవ్వడం వెనుక బలమైన కారణం ఉందంటున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల భారమంతా కొత్తగా అధ్యక్షునిగా నియమింపబడిన ఎమ్మెల్యే బొజ్జు భుజాలపైనే అధిష్ఠానం ఉంచబోతోందంటున్నారు.

కష్టమవనున్న సీనియర్‌లతో సమన్వయం

కాగా ఖానాపూర్‌లో అక్కడి నేతలపై పట్టున్న ఎమ్మెల్యే బొజ్జుకు నిర్మల్ ముథోల్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ నేతలతో సమన్వయం తప్పనిసరిగా కానుంది. అయితే వీరందరితో ఆయన సమన్వయం సాధించడం సవాల్ గానే చెబుతున్నారు. ముఖ్యంగా నిర్మల్‌కు చెందిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, నిన్నటి వరకు డీసీసీ ప్రెసిడెంట్‌గా ఉన్న శ్రీహరి రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్, మాజీ జడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, తదితరులతో వెడ్మ బొజ్జు డీసీసీ అధ్యక్షుని హోదాలో కలిసి పనిచేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే నిర్మల్‌లో మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీహరి రావుల మధ్య ఎడమొహం, పెడమొహం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. వీరందరిని కలుపుకొని ముందుకు పోవడం వెడ్మబొజ్జుకు ఛాలెంజింగ్‌గా మారే అవకాశం ఉందంటున్నారు. కాగా ముథోల్ నియోజకవర్గంలో సీనియర్ నాయకుడు, మాజీఎమ్మెల్యే నారాయణ రావు పటేల్ అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్‌లతో కూడా వెడ్మబొజ్జు సంబంధాలు కొనసాగించాల్సిన అవసరం ఏర్పడనుంది. వీరిద్దరు కూడా డీసీసీ పదవిని ఆశించిన వారే. తమకు పదవిని కట్టబెట్టకుండా అధిష్ఠానం సిట్టింగ్ ఎమ్మెల్యేకు ఆ పదవి ఇవ్వడం పట్ల వీరు కొంతమేర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో వెడ్మ బొజ్జు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలందరినీ ఏకతాటిపై నడుపుతూ పార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

కత్తి మీద సాములా...

కొత్తగా డీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోతున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుకు రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు కత్తి మీద సాములా మారే అవకాశం ఉందంటున్నారు. వాస్తవానికి ఈ ఎన్నికలు పార్టీలకు అతీతంగా జరగనున్నప్పటికీ పరోక్షంగా మాత్రం అన్ని పార్టీలు తమ మద్దతు దారులని రంగంలోకి దింపుతాయన్నది బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో మూడు నియోజకవర్గాల నేతలను సమన్వయ పరుస్తూ అన్ని గ్రామ పంచాయతీలలో బలమైన అభ్యర్థులను బరిలోకి దింపాల్సిన అవసరం ఉంటుంది. మెజార్టీ గ్రామ పంచాయతీలను గెలిపించుకొని డీసీసీ అధ్యక్షునిగా తన పట్టును నిలుపుకోవాల్సిన అవసరముందని పేర్కొంటున్నారు. దీని కోసం గాను ఆయన పార్టీకి చెందిన ముఖ్య నేతలతో ఎప్పటికప్పుడు టచ్‌లో ఉండాల్సిన అవసరం ఏర్పడుతుందని చెబుతున్నారు. సీనియర్లు అయిన ఓ మాజీ మంత్రి, ఓ మాజీ ఎమ్మెల్యేతో పాటు ఓ మాజీ డీసీసీ అధ్యక్షుడిని అలాగే మరి కొంత మంది సీనియర్లను కలుపుకొని పోవడం బొజ్జుకు టాస్క్ కాబోతోందని అంటున్నారు.

నామినేషన్ల ప్రక్రియను పూర్తిచేయండి

● కలెక్టర్ అభిలాష అభినవ్



నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

నిర్మల్‌చైన్‌గేట్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ రూరల్ మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి వచ్చిన వారితో మాట్లాడుతూ... నామినేషన్ కేంద్రంలో అన్ని వసతులు ఉన్నాయా అని, వారిని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్లు దాఖలు చేసే వారికి కుల ధ్రువపత్రాల జారీ, బ్యాంకు ఖాతాలు తెరవడంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో అడిగారు. అభ్యర్థుల సహాయార్థం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. సిబ్బందితో మాట్లాడుతూ... హెల్ప్‌డెస్క్‌లో అందుబాటులో ఉంటూ, అభ్యర్థులకు సమాచారం ఇవ్వడంలో సహాయపడాలన్నారు. అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. క్లస్టర్‌లో ఇప్పటి వరకు దాఖలు అయిన సర్పంచ్, వార్డుసభ్యుల నామినేషన్ల వివరాలు వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తిచేయాలని వివరించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అన్ని రకాల ఫారములను తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అన్ని రిజిష్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రోజువారీగా నామినేషన్లకు సంబంధించి వివరాలన్నింటినీ తమకు అందజేయాలని వివరించారు. ప్రతిరోజు దాఖలు అయిన నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీపీవో శ్రీనివాస్, తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో గజానన్, ఎన్నికల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

హెచ్ఐవీపై అవగాహన అవసరం


జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : హెచ్ఐవీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. డిసెంబరు 1న ప్రపంచ హెచ్ఐవీ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. హెచ్ఐవీపై అవగాహన కలిగేలా నినాదాలు చేస్తూ ఈ ర్యాలీ కొనసాగింది. జడ్పీ కార్యాలయంలో కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు హెచ్ఐవీపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు హెచ్ఐవీ నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధి అధికంగా ప్రబలే అవకాశం ఉన్న ప్రత్యేక వర్గాలను గుర్తించి ఎప్పటికప్పుడు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు.

తహసీల్దార్ సేవలు మరువలేనివి

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ తన ఉద్యోగ జీవితంలో చేసిన సేవలు మరువలేనివని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో దస్తురాబాద్ తహసీల్దార్‌గా ఉద్యోగ విరమణ పొందిన విశ్వంబర్‌కు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. రెవెన్యూ శాఖకు విశ్వంబర్ చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పనిసరి అని చెప్పారు. క్రమశిక్షణతో వివిధ స్థాయిల్లో పని చేస్తూ, అధికారుల మెప్పు పొందారన్నారు. ఉద్యోగంలో ఎన్నో సేవలు చేసి, పదవి విరమణ పొందే ఉద్యోగులను సన్మానించి, గౌరవించడం మన బాధ్యత అని పేర్కొన్నారు. పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ... రెవెన్యూ శాఖకు ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ మాట్లాడుతూ... పదవి విరమణ పొందిన తనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కలెక్టర్, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. విశ్వంబర్‌ను శాలువాతో సన్మానించి, మెమొంటోలు అందజేశారు. సన్మాన కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిశోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డీఎడ్ పరీక్షకు 83 మంది హాజరు

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : డీఎడ్ పరీక్షకు 83 మంది హాజరయ్యారు. నిర్మల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బాలో జరుగుతున్న డీఎడ్ మొదటి సంవత్సరం పరీక్షల్లో భాగంగా సోమవారం 93 మంది విద్యార్థులకు గాను 83 మంది విద్యార్థులు హాజరు కాగా 10 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాన్ని పాఠశాల విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు కే.సత్యనారాయణ రెడ్డి, నిర్మల్ ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మూడారపు పరమేశ్వర్ సందర్శించారు. పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్‌ను సైతం ఏర్పాటు చేశారు. మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

కాంగ్రెస్‌లో బూరుగుపల్లి నాయకుల చేరిక


కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులతో శ్రీహరి రావు

మామడ, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. సర్పంచ్ అభ్యర్థి నాగుల భూమన్న, ఉప సర్పంచ్ అభ్యర్థి ఆత్రం భారతి మారుతిల ఒకే నామినేషన్ దాఖలు అయింది. ఏకగ్రీవంగా ఎన్నిక కానున్న నేపథ్యంలో సోమవారం నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ఎందరో వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బాపయ్య, కలిగిరి గంగారెడ్డి, మాజీ జడ్పీటీసీలు రఫీ, సంతోష్, బాపయ్య, శ్రీనివాస్, సల్కం శేఖర్, మంగు లింగన్న, నర్సారెడ్డి, మనోహర్ పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధి ప్రతిపాదిత పనులపై సబ్‌కలెక్టర్ పరిశీలన

- క్షేత్రస్థాయిలో పర్యటన
- అధికారులకు పలు సూచనలు చేసిన అజ్మీరా


మురికి కాలువల పరిస్థితిని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

భైంసా, డిసెంబరు 1 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసాలో నగరాభివృద్ధి పథకంలో భాగంగా రూ.15 కోట్లతో చేపట్టనున్న ప్రతిపాదిత పనులను సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సోమవారం ఉదయం మున్సిపల్ డీఈ సం తోష్, టీపీవో అనురాధతో కలిసి సబ్‌కలెక్టర్ ప్రతిపాదిత పనుల జాబితాను పరిశీలిస్తూ ఆయా ప్రాంతాల్లో పర్యటించి పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించి ప్రతిపాదిత పనుల్లో చేపట్టాల్సిన మార్పులు, చేర్పులపై మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. రెండున్నర గం టల పాటు పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో కలియ తిరిగి నగరాభివృద్ధి పథకంలో ప్రతిపాదించిన పనులను పరిశీలించారు.

● పారిశుధ్య కార్మికులు జాగ్రత్త చర్యలు పాటించాలి

పట్టణ పరిధిలో పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహించే కార్మికులందరూ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు గాను ఆరోగ్య జాగ్రత్త చర్యలు పాటించాలని సబ్ కలెక్టర్ అజ్మీరాసంకేత్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయ అవరణలో పారిశుధ్య కార్మికుల, సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. త్వరలోనే పారిశుధ్య నిర్వహణలో కార్మికులు వినియోగించుకునేందుకు గాను మాస్కులు, గ్లౌస్‌లతో పాటు ఇతర అవసరమైన సామాగ్రి, పరికరాలు అందుబాటులోకి తీసుకవస్తామని వెల్లడించారు. చలి తీవ్రత పెరిగిన దృష్ట్యా ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. దట్టమైన పొగమంచు నెలకొంటున్న నేపథ్యంలో ప్రమాదాల బారిన పకుండా జాగరుకతతో వ్యవహరించాలన్నారు. రానున్న రోజుల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది అందరికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సహాయ చర్యలు అందిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి సమస్యలున్న నేరుగా తనను కలవాలని సూచించారు. ఇందులో పలువురు అధికారులు, సానిటరి ఇన్స్‌పెక్టర్ అనీస్ తదితరులు పాల్గొన్నారు.